
నేటి దినపత్రిక
# సూర్య
అన్నమయ్య
www.suryaa.com
శనివారం | 19 జులై 2025
పేజీలు 8




## దీపక్ రెడ్డి, చమర్తి జగన్మోహన్ రాజును కలిసిన కూటమి నేతలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె పర్యటనకి విచ్చేసిన రాయలసీమ జోనల్ 4 ఇంచార్జ్జి,సీడ్ ఏపీ చైర్మన్ దీపక్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజులని పట్టణంలోని టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో రాయలసీమ జనసేన కన్వీనర్ రాందాస్ చౌదరి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్,బిజెపి మండల రూరల్ -1 అధ్యక్షులు తరిగొండ వెంకటరమణా రెడ్డి,గంధర్వ రెడ్డి,తెలుగు యువత అసెంబ్లీ ప్రెసిడెంట్ అరుణ్ తేజ్,తెలుగు యువత నాయకులు మోడెం శివ కుమార్,మహబూబ్ ఖాన్,ముద్దుకృష్ణమ నాయుడు,పసుపులేటి వరప్రసాద్,సిద్ధు,జస్వంత్ చౌదరి,గగన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా చమతి జగన్మోహన్ రాజు,దీపక్ రెడ్డిలను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రస్తుతం జరుగుతున్న కమిటీల ఎంపిక ప్రక్రియపై చర్చించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.సమిష్టిగా పనిచేసి సంస్థాగత ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మిగతా 2లో

# ఏమో...గుర్రం ఎగరావచ్చు...

## రూట్ మ్యాప్ సిద్ధం అయ్యిందా!

-గుట్టు చప్పుడు కాకుండా ప్రతి పక్షంతో ములాఖాత్ అవుతున్నారా?


-కూర్చున్న కొమ్మని నరికేందుకు సిద్ధమవుతున్నారా,,

-అన్నమయ్య జిల్లాలో కొందరు నాయకులు వైసిపి డైరెక్షన్లో పనిచేస్తున్నారా?

-టీడీపీ అధిష్టానం అలాంటి నాయకులపై డేగ కన్ను వేసిందా,,,

ఏమో గుర్రం ఎగరవచ్చు అంటూ కొంతమంది తెలుగు తమ్ముళ్లు అన్నమయ్య జిల్లాలో గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికే చాలామంది నాయకులు తమకు టిడిపిలో సరైన ప్రాధాన్యత తగ్గడం లేదని కొందరు లోలోపల మదన పడుతుంటే, మరి కొందరు మాత్రం బహిరంగంగానే విమర్శలకు ఇప్పిస్తున్నారు. అయితే వైసీపీ మాత్రం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సదరు నాయకులకు రాయబారాలు పంపుతూ చర్చలు జరుపుతున్నట్లు జోరుగా గుసగుసలు సాగుతున్నాయి. మరి ఇంతకీ ఆ ఎగిరే గుర్రాలు ఏవో అతి త్వరలోనే ఉన్నాయని, ఇప్పటికే వైసిపి నాయకులతో టచ్‌లో ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

2 లో




# గుడి వెనక నా స్వామి..

❁ ఒంటిమిట్టలో అన్నిటిలో పెత్తనం,, ❁ బ్లాక్మెయిలింగ్ ప్రధాన అస్త్రం,,,

❁ మట్టిలోనూ,ఇసుకలోనూ వాటాలు ఇవ్వాల్సిందే,,,

❁ అన్ని కావాలి,,అన్ని దోచుకోవాలి,,,

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్** ఎవరైనా గుడికి వెళ్తే ప్రసాదం కావాలని అడిగే వారు ఉంటారు. కానీ ఒంటిమిట్ట మండలంలో గుడికి వెళ్తే గుడిలో లింగాన్ని, గుడి హుండీని, అర్చకుల ఆదాయంలో కూడా వాటాలు అడిగే ఘనులు ఒంటిమిట్ట మండలంలో దర్శనమిస్తున్నారనీ ప్రజల కోడైకొస్తున్నారు. ఒంటిమిట్ట మండలంలో కొలువై ఉన్న కోదండ రామస్వామి దర్శనం కోసం వేలాదిమంది భక్తులు నిత్యం వస్తుంటారు. మరి అలాంటి భక్తులకు రామయ్య కటాక్షం లభిస్తుందో లేదో తెలియదు కానీ ఈయన గారి పెత్తనం లేనిదే ఒంటిమిట్ట మండలంలో ఏ పని జరిగేటట్లు లేదు. సమాజం సేవ చేసే వ్యక్తులా ఫోజులు కొడుతూ సమస్యలను ఆయనే సృష్టించి పరిష్కారం కూడా ఆయనే చెప్తారు. అయితే సృష్టించినందుకు అవతలి వారి వద్ద వసూలు చేసి, ఎవరికైతే సమస్య సృష్టించారు వారికి పరిష్కరించి వారి వద్ద కూడా బాగానే వసూలు చేయడం ఈయన నిత్యకార్యం. ఒంటిమిట్ట మండలంలోని చెరువులలో మట్టితోలాలన్నా, ఇసుక అక్రమ రవాణా చేయాలన్నా, అధికారులు నాయకులు చేసే అవినీతిలో భాగస్వాములు కావాలన్నా ఈయనదే ప్రధాన పాత్ర. ఈ వ్యక్తి అండదండలు ఉంటే అది తప్పైనా ఒప్పు అవుతుంది. ఈయనకు నచ్చకపోతే మాత్రం అతను శ్రీరాముడైన రావణాసుడు లాగే చిత్రీకరించడం ఈయనకు వెన్నతో పెట్టిన విద్య. అందుకే ఒంటిమిట్ట మండలంలో ఈయనను ఈనాటి ఉత్తమ నటన ముద్దుగా పిలుచుకుంటారు. తనకు కావలసిన వారికి, తనకు నచ్చిన వారికి అండగా ఉంటూ, ప్రజలను వేధించుకుంటూ, ఆఖరకు పంతుల్ల ను కూడా పరేషాన్ చేస్తున్న ఈయన గారి దెబ్బకి ఒంటిమిట్ట లో చాలా మంది అధికారులు, అనధికారులు, సామాన్యులు,ఆఖరకు దేవుని సన్నిధిలో ఉండే వారు కూడా తలలు పట్టుకుంటున్నారు.అదేదో సినిమా లో లాగ గుడి వెనుక నా స్వామి అనే పాట ఈ వ్యక్తికి సరిగ్గా సరిపోతుంది.

# పుల్లంపేట సమస్యలు ఎవరికీ పట్టవా,,

-ఎవరి గోల వారిదేనా!

-సమావేశానికి వచ్చే తీరిక నాయకులకు,అధికారులకు లేదా?

-అధికారులు సమన్వయంతో పనిచేయాలంటున్న ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం సమస్యలు నాయకులకు గాని అధికారులకు కానీ ఏమాత్రం పట్టినట్లు కనిపించడం లేదు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని నాయకులు, అధికారుల తీరు చూస్తుంటే పుల్లంపేట మండలం పై ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థమవుతుంది.శుక్రవారం జరిగిన మండల సర్వ సభ్య సమావేశానికి చాలా మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కాలేదు.దిన్ని బట్టే అర్థం అవుతుంది పుల్లంపేట పరిస్థితి నాయకులకు,అధికారులకు పనికిరాని పులుసులా తయారయ్యిం ది. కనీసం గ్రామాలలో ఉన్న సమస్యలు తెలియజేసేందుకు సర్పంచులు కూడా చాలా మంది హాజరు మిగతా 2లో






## శాంతియుత పాదయాత్రకు బిసీహెచ్ పీఎస్ మద్దతు

### - వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ స్పష్టం

**మదనపల్లి టౌన్,జర్ న్యూస్ :** మన దేశం కోసం జరిగిన యుద్ధంలో అమరవీరులైన బిసి యాదవుల పేరును మిల్ట్రీ బెటాలియన్ పెట్టాలని డిమాండ్ చేస్తూ కాశీ నుండి కన్యాకుమారి మీదుగా ఢిల్లీకి శాంతియుత పాదయాత్ర చేస్తున్న బీసీ యాదవులకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ 1960లో ఇండియా,చైనా మధ్య జరిగిన యుద్ధంలో భారతదేశానికి చెందిన బీసీ యాదవులైన సైనికులు అమరవీరులయ్యారన్నారు.ఆ సమయంలో అక్కడ ఓ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేశారని, తదనంతరం యుద్ధంలో అమరులైన బీసీ యాదవుల పేరును ఓ మిలిటరీ బెటాలియనుకు పెడతామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు.అయితే తదనంతరం ప్రభుత్వం బీసీ యాదవుల పేరుపెట్టలేదని,దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు మిలిటరీ బెటాలియనుకు బీసీ యాదవుల పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ కాశీ నుండి కన్యాకుమారి మీదుగా ఢిల్లీకి శాంతియుత పాదయాత్ర చేస్తున్నారన్నారు.వారి పాదయాత్ర 21వ తేదీ సోమవారం పట్టణ శివార్లలోని అమ్మచెరువు మిట్టకు చేరుకుంటుందని,దీనికి బీసీ హక్కుల పోరాట సమితి మద్దతిస్తూ వారికి సాదర స్వాగతం పలుకుతుందన్నారు.కావున మదనపల్లె పట్టణంలోని బీసీలు,యాదవ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై వారికి స్వాగతం పలుకుతూ మద్దతునివ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీహక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా అధిక ధరలకు యూరియా విక్రయాలు

### - చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న వ్యవసాయ అధికారులు




**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోట పట్టణంలో ఓ ఫర్టిలైజర్స్ దుకాణ యజమాని యదేచ్ఛగా యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.ఇంతజరుగుతున్నా తమకేమీ పట్టనట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి వ్యవహరిస్తున్నారు.పట్టణంలోని బెంగళూరు రోడ్డులోని ఓ దుకాణ యజమాని యూరియాను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎరువులు,మందులు దుకాణాలలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు.తనిఖీలు నిర్వహించిన మరుసటిరోజే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో అధికారుల తనిఖీలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా యూరియా 45 కిలోల బస్తా ధర రూ.266లకు విక్రయించాల్సి ఉండగా దుకాణ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా రూ.320 నుండి రూ.350 వరకు విక్రయిస్తూ రైతుల జేబులకు చిల్లు పెడుతున్నారు.ఇటీవల కాలంలో పంటలు పూర్తిస్థాయిలో దిగుబడి రాక సరైన ధరలు లేక నష్టపోయిన రైతులకు యూరియా కృత్రిమ కొరత సృష్టించడం అధిక ధరలకి విక్రయిస్తుండడం పట్ల రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చొరవ చేసుకుని అధిక ధరలకు విక్రయిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని కూలీ మృతి



మదనపల్లి టౌన్,మేజర్ న్యూస్ : గుర్తు తెలియని వాహనం ఢీకొని కూలి మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి మదనపల్లెలో జరిగింది.పోలీసుల కథనం మేరకు మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లెలోని కనకదాసనగర్ కు చెందిన గోళ్ళ వెంకటరమణ నాయుడు (56) స్థానిక టమోటా మార్కెట్ యార్డులో కూలి పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు.అర్ధరాత్రి 12 వరకు టమోటా క్రేట్లను లారీలకు లోడ్ చేసి నడుచుకుంటూ ఇంటికి బయల్దేరాడు.మార్గమధ్యంలోని అనపగుట్టకు వెళ్లేదారిలో రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది.ఈ ప్రమాదంలో వెంకట్రమణ నాయుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య కళావతి,కుమార్తె ప్రసన్నలక్ష్మి,కుమారులు సాయికుమార్,మనికంతలు ఉన్నారు.రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** మండల స్పెషల్ ఆఫీసర్ నీలకంఠ రెడ్డి,తహసీల్దార్ బాబ్ జాన్,ఎంపీడీవో కృష్ణవేణి,మున్సిపల్ కమిషనర్ జీవి పల్లవి,స్థానిక ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్ భవనము శిథిలావస్థకు చేరడం,డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంపై ఆరా తీశారు.హాస్టల్స్ నందు వండిన పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇందిరమ్మ కాలనీలో గల బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను పరిశీలించి వసతులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పదిమంది విద్యార్థులు మాత్రమే ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.
మదనపల్లి డివిజన్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సబితా రాణిని విద్యార్థుల సంఖ్యను పెంచడానికి తగుచర్యలు తీసుకోవాల్సిం దిగా కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసుదేవరావు మండల విద్యాశాఖ అధికారి,రెవెన్యూ అధికారులు, స్థానిక వార్డెన్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## దీపక్ రెడ్డి, చమర్తి జగన్మోహన్ రాజును కలిసిన కూటమి నేతలు



**(మొదటి పేజీ తరువాయి)**పనిచేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనుగా ఎన్నికైన జంగాల శివరాం రాయల్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పుల్లంపేట సమస్యలు ఎవరికీ పట్టవా,,

**(మొదటి పేజీ తరువాయి)**కాకపోవడం,గతం లో జరిగిన సమావేశాలలో సమస్యల పరిష్కారం కోసం హామీలు ఇచ్చిన శాసన సభ్యులు హాజరుకాకపోవడం,సంబంధిత అధికారులు ఏదో పాఠాలు అప్పజెప్పినట్లు సంబంధిత శాఖల గురించి అప్పజెప్పడం,హాజరైన నాయకులు తమ సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పడం చూస్తుంటే మండల సర్వ సభ్య సమావేశం కాస్త సమస్యల సమావేశం గా తయారయ్యింది.

**అభివృద్ధికి అండగా ఉంటాం,,**

పుల్లంపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ముద్ద వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పుల్లంపేట మండలం సంబంధించిన వివిధ అభివృద్ధి పథకాల పైన చర్చించడం జరిగింది ముఖ్యంగా గ్రౌండ్ వాటర్ సంబంధించింది ఏ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న మాదృష్టికి తీసుకురావాలని ఎంపీపీ ఫండ్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, మండలంలో ఎక్కడైనా నీటి ఎద్దడి ఏర్పడితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే మండలంలో చాలా రెవెన్యూ సమస్యలు అలాగే ఉన్నాయని, గత మండల సమావేశంలో కూడా ఎటువంటి పరిష్కారం చూపలేదని, కొత్తగా వచ్చిన ఎమ్మార్వో మీరైనా మా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో గని కోరారు. ఎమ్మార్వో పుల్లారెడ్డి మాట్లాడుతూ మీరు చెప్పిన సమస్య పైన పర్యటించి తగు పరిష్కారం చూపిస్తానని తెలియపరిచారు. అలాగే ముఖ్యఅతిథిగా హాజరైన ఖాదీ పరిశ్రమ శాఖ చైర్మన్ కేకే చౌదరి మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో మొట్టమొదటిసారిగా మండల సమావేశానికి వచ్చానని మండలం లో సమస్యల పై సరైన పట్టు సాధించి తర్వాత జరగబోయే సమావేశాన్ని కల్లా క్షుణ్ణంగా మాట్లాడుతానని అలాగే అధికారులు అందరూ ప్రభుత్వానికి సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ సమావేశానికి వైస్ ఎంపీపీ జయ శంకర్, భోగా వెంకటసుబ్బమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు ఏవో శ్రీధర్ రెడ్డి డాక్టర్ మనోజ్ చంద్ర వెటర్నరీ డాక్టర్ సుదీష్ హౌసింగ్ ఏఈ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏమో,,, గుర్రం ఎగరవచ్చు,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** రాజకీయాలలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరని, అవకాశాన్ని బట్టి అటు నుంచి ఇటు , ఇటు నుంచి అటు జంప్ చేయడం రాజకీయ నాయకులకు మామూలే. అయితే ప్రస్తుతం టిడిపి అధికారంలో ఉన్న కొంతమంది నాయకులు వైసీపీలో చేరేందుకు ఆసక్తి చెబుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం వారికి గౌరవం ఇవ్వలేదనో, లేక వ్యక్తిగత కారణాలో లేక అవతల పార్టీ నుంచి అందిన ఆఫర్లు నచ్చో లేక మరే ఇతర కారణాలు తెలియదు కానీ కొంతమంది నాయకులు వైసిపి బాట పట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. అయితే ఎన్నికలకు నాలుగు సంవత్సరాలు ఉండగా ప్రతిపక్షం వైపు వెళ్తే కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయని కొంతమంది వెనకడుగు వేస్తున్నారని, ఒకవేళ ఎటువంటి సమస్యలు వచ్చినా ఎదుర్కునేందుకు సిద్ధంగా ఉన్న తమకు ఖచ్చితమైన హామీ వస్తే వైసిపి లోకి వెళ్లేందుకు కొందరు టిడిపి నాయకులు అన్నమయ్య జిల్లాలో రాయబారాలు నడుపుతున్నారనీ సమాచారం. మరి అన్నమయ్య జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో ఎవరు వైసీపీకి అనుకూలంగా టిడిపిలో వ్యవహరిస్తున్నారు, ఎవరు టిడిపిని డ్యామేజ్ చేసేలా వ్యవహరిస్తున్నారు, ఎవరు ఎటువంటి దారిలో నడుస్తున్నారు, ఎవరు ఎవరితో టచ్ లో ఉన్నారనే విషయం ఇప్పటికే స్పష్టమైన సమాచారం అధిష్టానం వద్ద ఉందని పలువురు తెలుగు తమ్ముళ్లు తెలియజేస్తున్నారు. అయితే ఇదే విషయం సదరు నాయకులకు కూడా తెలుసని, అందుకే ఒక అడుగు ముందుకి ఒక అడుగు వెనక్కి వేస్తూ ఊగిసలాట ధోరణిలో టిడిపి పార్టీలోనే ఉంటూ ధిక్కార స్వరం వినిపించేందుకు రంగం సిద్ధం చేశారని పలువురు తెలియజేస్తున్నారు. మరి కూర్చున్న కొమ్మని నరుక్కుంటూ ఉన్న ఆ నాయకులు ఎవరో, అది వారి దారి ఎటో అర్థం కాని పరిస్థితి అన్నమయ్య జిల్లాలో ఉందని, అయితే అధిష్టానం అన్నమయ్య జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి నాయకుని వ్యవహారాన్ని దగ్గరుండి గమనిస్తూ, ఎవరికి ఏ సమయంలో ఎలా షాక్ ట్రీట్మెంట్ ఇవ్వాలో కూడా ఆలోచిస్తున్నట్లు విశ్వసినీయవర్గాల సమాచారం. మరి అలాంటి ఆలోచనలు ఉన్న నాయకులు ఎవరో వారి వ్యవహారం ఏమిటో ఇప్పటికే అధిష్టానం వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**కండిషన్స్ అప్లై,,,**

యుద్ధం చేయాలన్న, శత్రువుని ఓడించాలన్న ప్రత్యక్ష యుద్ధంతో పాటు ఎత్తుకు పైఎత్తులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ప్రస్తుతం రాజకీయ వ్యవహారాల్లో ఇలాంటి ఎత్తుగడలు వేయడంలో ఒక్కొక్క పార్టీది ఒక్కో ధోరణి. సాధారణంగా ఏళ్ల తరబడి ఒక పార్టీలో ఉండి మరో పార్టీ మారే సమయంలో నాయకులు ముందు కొనసాగిన పార్టీ గురించి ఆరోపణలు చేయడం సహజం. అలాగే తమకు విలువ ఇవ్వలేదని, మోసం చేశారని రొటీన్ డైలాగులు చెప్పడం కూడా సహజం. అయితే ప్రస్తుతం పార్టీ మారాలంటే ముందుగా కండిషన్ అప్లై చేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి ఆ కండిషన్స్ ఏమిటో తెలియదు కానీ తమను పట్టించుకోని టిడిపిని ముందుగా టార్గెట్ చేసి తరువాత పార్టీ మారే ఆలోచనలో అన్నమయ్య జిల్లాలో కొందరు నాయకులు ఉన్నట్లు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీలు మారడం విమర్శలు చేయడం సహజమే కానీ నాయకులకు పార్టీలకు ఈ వ్యవహారం సహజమే అయిన ప్రజలు మాత్రం అమాయకులు కాదని గుర్తుపెట్టుకుంటే నాయకుడు ఎక్కడ ఉన్న గెలుపు తలుపు తట్టడం ఖాయం. అలా కాకుండా అవకాశవాద రాజకీయాలు చేస్తూ ఇక్కడ అవకాశం ఉంటే ఇక్కడ పబ్బం గడుపుకోవాలని చూస్తే మాత్రం ఏ నాయకుడికి మనుగడ ఉండదని చరిత్ర చెబుతున్న సత్యం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు హామీలకు లేదు ష్యూరిటీ..మోసాలే గ్యారెంటీ



**నందలూరు మేజర్ న్యూస్:** చంద్రబాబు హామీలకు ష్యూరిటీ లేదని, మోసాలే గ్యారెంటీ అని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి అన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తలు కు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీలో16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్విత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం పనిచేసి ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పద్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ బృహత్తర కార్యక్రమం పై గ్రామాలలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియ జేయాలన్నారు. గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామం లో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి . ప్రజలకు చేరువయ్యేందుకు క్యూఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, జడ్పిటీసి గడికోట ఉషా సుబ్బారెడ్డి, అన్నమయ్య జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు నడివీధి సుధాకర్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీజినల్ సైన్స్ సెంటర్‌లో శ్రీ భువన విద్యాలయం విద్యార్థులకు ద్వితీయ స్థానం గౌరవం

**పీలేరు మేజర్‌న్యూస్ :** శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు, తిరుపతి రీజినల్ సైన్స్ సెంటర్‌లో నిర్వహించిన ఉపగ్రహ తయారీ లో పాల్గొన్నారు. చిన్న ఉపగ్రహాన్ని రూపొందించడంలో విద్యార్థులు నైపుణ్యంగా పాల్గొని, అంతరిక్ష శాస్త్రంపై తమ ఆసక్తిని చాటారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రాయోగిక అవగాహన కలిగిస్తూ, వారి సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడింది.శుక్రవారం జరిగిన క్విజ్ పోటీలో మొత్తం 16 పాఠశాలలు పాల్గొనగా, పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు రెండవ స్థానం సాధించి ప్రతిభను చాటారు. ఈ విజయంతో వారు తమ పాఠశాల పేరు గర్వపడేలా చేశారు.ఈ సందర్భంగా శ్రీ



భువన విద్యాలయం కరస్పాండెంట్ ఉమారమాదేవి , ప్రిన్సిపల్ గుణాలక్ష్మి మాట్లాడుతూ, "మా విద్యార్థులు రీజినల్ స్థాయిలో ప్రతిభను ప్రదర్శించి, రెండవ స్థానం సాధించినందుకు గర్వపడుతున్నాం.ఇదివారికృషి, అంకితభావానికి నిదర్శనం. శాస్త్రీయ అవగాహనను పెంపొందించేలాఇలాంటికార్యక్రమాల్లో పాల్గొనేందుకుమావిద్యార్థులనుప్రోత్స హించుతూనే ఉంటాం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఇతర పాఠశాలలతో అనుసంధానం కలుపుతూ, విజ్ఞాన మార్పిడి చేసుకునేఅవకాశాన్ని పొందారు. భవిష్యత్తులో మరిన్నిశాస్త్రీయరంగాలలో శిక్షణ, ప్రయోగాలు,అన్వేషణ కోసం శ్రీ బోనా విద్యాలయం కట్టుబడి ఉందని వారు తెలిపారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



- నీటి సమస్యను డిపిఓకు తెలియజేసిన విద్యార్థులు,వార్డెన్
- విద్యార్థులకు నీటి సమస్య రాకుండా చూస్తాం
- జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా పంచాయతీ అధికారి ( డిపిఓ) రాధమ్మ తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి సంబేపల్లి బీసీ సంక్షేమ వసతి గృహం ఆకస్మికతనికి చేపట్టారు. వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో మరుగుదొడ్లు పరిశీలించారు విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లను కల్పించాలని తెలియజేశారు. అందుకు కావలసిన మరుగుదొడ్లను మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం పిల్లలకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తుందని తెలిపారు స్టాక్ రూమ్ లో బియ్యము సరుకులు పిల్లలకు అందించే చిక్కిలను పరిశీలించారు. వసతి గృహంలో అన్ని వసతులు సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు పిల్లల భోజనం విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని వార్డెన్ కు తెలియజేశారు. పిల్లలతో కలసిభోజనం చేశారు. ఈ సందర్భంగావిద్యార్థులుతమకుస్నానం చేయడానికి త్రాగడానికి నీటి సమస్య తీవ్రంగా ఉందని శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారం చేయాలని డిపిఓకు తెలిపారు. ప్రస్తుతానికి రోజుకు ఒక ట్యాంకర్ తోలుతున్నారని అవి సరిపోవడం లేదని విద్యార్థులు తెలిపారు. నీటి సమస్యను పరిష్కరించేందుకుకృషి చేస్తామని డిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మోహన్ బాబు, చంద్రశేఖర్ ,వసతి గృహ వార్డెన్ రవీంద్ర రాజు, వీఆర్వోలు మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఆలస్యంగా నడిచిన పాసింజర్ రైళ్లు...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** తిరుపతి నుండి కదిరిదేవరపల్లి వెళ్లే ప్యాసింజర్ రైళ్ళు ములకలచెరువు స్టేషన్ల మీదుగా శుక్రవారం పలు రైళ్ళ ఆలస్యంగా నడిచాయి.తిరుపతి నుండి కదిరిదేవరపల్లి ప్యాసింజర్ (57405–57406) ములకలచెరువు ఉదయం 2.24 రావాల్సిఉండగా 6 గంటలకు వచ్చింది. 3.30నిముషాలు పైగా ఆలస్యంగా నడిచింది. తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే ప్యాసింజర్ (57403–57404) ములకలచెరువు ఉదయం 9.34 గంటలకు రావాల్సి ఉండగా మధ్యాహ్నం 1.31రావడంతో 4 గంటలు పాటు ఆలస్యంగా నడిచాయి. దీంతో ప్రయాణికులు తాగునీటికి,అల్పాహారాల కోసం ఇబ్బంది పడ్డారు

# 76.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల వ్యాప్తంగా గురువారం రాత్రి 10 గంటల నుండి మోస్తారు వర్షపాతంనమోదయింది. వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్నరైతులకుగురువారంరాత్రి కురిసిందివర్షపాతంఊరటనీచ్చింది. సుండుపల్లెలో 76.4 మిల్లి మోటర్, పింఛ ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో 71.2 మిల్లీమీటర్ల వర్షం నమోదు అయినట్లు రెవెన్యూఅధికారులు తెలిపారు. ఈతర గాలులకు పలుచోట్ల చెట్లు నేలకొరిగాయి. తిమ్మసముద్రం ఒంకపారడంతో అంగన్వాడీ కేంద్రంలోకి వరద నీరు పోటెత్తింది. అంగన్వాడి కేంద్రంలోని బియ్యం నిత్యవసరసరుకులు జలమయం అయ్యాయి.

# ప్రభుత్వ పాఠశా,కళాశాలను తనిఖీ చేసిన అధికారులు



**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నందలూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కళాశాలను మండల తహసీల్దార్ అమరేశ్వరీ , ఎంపీడీవో రాధాకృష్ణ కలసి తనిఖీలు నిర్వహించారు. పాఠశాల , కళాశాల భౌగోళిక పరిస్థితులు, విద్యా బోధన, భోజన శాల, పర్యావరాణం, మంచి నీటి వసతి వంటి అంశాల ప్రధానో పాధ్యాయుడు, కళాశాల ప్రిన్సపాల్‌తో చర్చించారు. విద్యార్థులకు మంచి పోషక ఆహారం అందించాలని సూచించారు. పిల్లల తో కలసి డొక్కా సీతమ్మ మధ్యానం భోజన పథకం కింద విద్యార్థులతో కలసి తహసిల్దార్ మరియు ఎంపీడీవో భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సుశీల్ కుమార్, పాఠశాల సిబ్బంది, కలశాల సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను విస్మరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

– సిపిఎం,సిఐటియు నాయకులు హెచ్చరిక

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** కార్మికుల సమస్యలను విస్మరిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఎం,సిఐటియు నాయకులు హెచ్చరించారు.తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోటలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా ప్రజానాట్య మండలి కళాకారులు స్వరకొండ్ల చెన్నకృష్ణ,డప్పు సహకారంమావిళ్ళవెంకటాచలపతిలు కార్మికులసమస్యలనువివరించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.సురేంద్రలుమాట్లాడుతూప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సమస్యలనుపరిష్కరించకపోవడం దురదృష్టకరమన్నారు.నెలకురూ.24వేల వేతనం, సమాన పనికి సమాన వేతనం,8 గంటల పని గంటల విధానం అమలు చేయాలని వారిడిమాండ్‌చేశారు. మునిసిపల్ కార్మికులు పాల్గొన్నారు.కార్మికులన్యాయపరమైన సమస్యలను పరిష్కరించన యెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.



సూర్య www.suryaa.com
శనివారం 19 జులై 2025

# ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి

▪ దేశభక్తికి, సేవాభావానికి ప్రతీక స్కౌట్స్ ▪ జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం వెల్లడి





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. రాయచోటి గాలివీడు రోడ్డు మార్గానగల అర్చన కళాశాలలో శుక్రవారం ఉదయం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లోని 250 మంది యూనిట్ లీడర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ లీడర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్ శిక్షణ దోహదపడుతుంద న్నారు. పి ఎం శ్రీ పాఠశాలల నుండి అవగాహన సమావేశానికి గైర్హాజరు అయినవారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ స్కౌట్ లో ప్రవేశం పొందడం వల్ల విద్యార్థులకు దేహదారుఢ్యం తో పాటు విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుంద న్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లకు గౌరవ వేతనం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం అర్చన కళాశాల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ వలన నిజాయితీ, సుగుణ శీలత, ధైర్య సాహసాలు, సేవాగుణం లాంటి ఉత్తమ పౌరసత్వ లక్షణాలు విద్యార్థుల్లో పెంపొందుతాయన్నారు. స్కౌటిజం ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం స్కౌట్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలల్లో నిర్వహించవలసిన స్కౌట్ కార్యకలాపాల గురించి వారికి అవగాహన కలిగించారు. స్కౌట్ నందు ప్రవేశం పొందిన విద్యార్థుల, యూనిట్ లీడర్ల వివరాలను జూలై 31వ తేదీ లోపల జిల్లా స్కౌట్ కార్యాలయానికి అందజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, అసిస్టెంట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి,అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్స్ మహమ్మద్ ఖాన్, సుజాత, స్కౌట్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సభ్యులు లక్ష్మిరెడ్డి, స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టన్స్, కబ్ మాస్టర్స్, ఫ్లాక్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని వదిలేద్దాం – స్వచ్ఛాంధ్రని సాకారం చేద్దాం

– బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంపై, మానవ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపించి అనేక అనర్థాలకు దారి తీస్తున్నాయన్నారు. అందువల్ల ప్రభుత్వాలు చేపట్టే పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలకు మనం కూడా మనవంతు సాయం అందించి ప్లాస్టిక్ రహిత జీవన విధానాలను పెంపొంది ంచుకుని మనల్ని మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సనుగా వ్యవహరించిన డాక్టర్ డి.శ్రీనివాసులు మాట్లాడుతూ మానవ చర్యలవల్ల ప్రకృతి చాలా తీవ్రంగా దెబ్బతింటున్నదని, ప్లాస్టిక్ రహిత జీవన విధానాలను అలవరచుకోవడం ద్వారా పర్యావరణాన్ని గణనీయంగా పరిరక్షించుకోవచ్చని పిలుపునిచ్చారు. తదుపరి అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవ రెడ్డి,వృక్షశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ శైలజ,రసాయనశాస్త్ర అధ్యాపకులు మరియు ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ జి.చిన్నారెడ్డి తదితరులు విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడం,డిపో అభివృద్ధిపై దృష్టిసారిద్దాం

– 2వ డిపో మేనేజరుతో ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి వెల్లడి





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి రెండవ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యతనిద్దామని ఏపీఎస్ఆర్టీసీ మదనపల్లె – 1,2 ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు. శుక్రవారం డిపో ప్రాంగణంలో 2వ డిపో మేనేజర్ బి.అమరనాథ్ ను ఈయు కార్యవర్గ సభ్యులతో కలసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా డిపోలో జరుగుతున్న అభివృద్ధి పనులపై డియంను అడిగి తెలుసు కున్నారు. అలాగే భవిష్యత్తు అవసరాలపై చర్చించారు. 2వ డిపో గౌరవ అధ్యక్షులుగాఎంపికైనఅనంతరంమెదటిసారిడియంను కలసి దుశ్యాలు వ కప్పి,పుష్ప గుచ్చం అందించి సన్మానించారు. అదే క్రమంలో డిపో పరిధిలో కార్మికుల సమస్యలు, అవసరాల, ప్రతి పాదనలుపైన ఈయు కార్యవర్గ కమిటీ సభ్యులతో కలసి డియంతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ డిపో పరిధిలో నిలిచిపోయిన సర్వీసులను పునరుద్ధరించడం, బస్టాండులో ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణం,కార్గో భవనం నిర్మాణానికి,12 లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం,సెప్టిక్ ట్యాంక్ పునఃనిర్మాణం,గ్యారెజీ లోపల,బయట పూర్తిస్థాయిలో సిసి రోడ్లు నిర్మాణం,బస్టాండులో మరోవైపు ప్లాట్ పామ్స్ నిర్మాణం తదితర వాటిల్లో ఇప్పటి వరకు వచ్చిన,అనుమతులు,పంప వలసిన ప్రతిపాదన లపై తెలుసుకోవడం జరిగిందనిపేర్కొన్నారు. అలాగేగ్యారేజిని పరిశీలించి సిబ్బంది,కార్మికుల యోగక్షేమాలు తెలుసుకొని వారితో మమేకమై అందరూ సమిష్టిగా కలిసిపనిచేసిసంస్థనుఅభివృద్ధిపథంలోనడిపించిసమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈయు రాష్ట్ర ఆర్గనైజింగ్‌కార్యదర్శి ఎన్.వి.కుమార్,జిల్లా అధ్యక్షులు సిఏ బాబు,డిపో కార్యదర్శి హుసేన్,జాయింట్ సెక్రటరీ బిసిఎస్ నాయక్,ఉపాధ్యక్షులు సిద్దవరం మల్లికార్జున,సురేష్,కె.వి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగతో అనుసంధాన పంటల సాగు లాభదాయకం



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం పరిధిలోని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకట మోహన్ క్షేత్ర స్థాయిలో పొలాలు తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన పంట వేరుశనగతో పాటు అనుసంధాన పంటలు, కంది, ఆముదం, అలసంద, అనప,జొన్న, గోకకులిమొదలైన పంటలు సాగుచేయడం వల్ల రైతు కు మంచి ఆదాయం తో పాటు,365 రోజు భూమి పచ్చగా ఉండి, మంచి పోషకాలు తో భూమి లో సేంద్రియ కార్బనం ఏర్పడు తుంది అని తెలియ చేశారు,ఈ విదంగా ప్రతి రైతు దగ్గర వేసే విదంగాఎన్‌పిఎంషాప్‌లోవేరుశనగ కిట్స్‌తాయిరిచేయించి రైతులకు అందు బాటులో ఉంటాయని తెలియచేశారు. అనంతరం క్రింది స్థాయి సిబ్బంది తో మండలం ప్రోగ్రెస్ గురించి రివ్య చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా డిపిఎం వెంకట మోహన్, ఎన్ఎఫ్ఏరమణ నాయక్,మండలం ఇంచార్జి రాము,డిజిటల్ రమేష్, యూనిట్ ఇంచార్జిలు,రాంమోహన్, వెంకటయ్య పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్యకారం

రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సిబ్యాల గ్రామం బలిజిపల్లి వాస్తవ్యులు కీ:శే: గుగ్గిళ్ళ వెంకటరమణ 2 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు గంగాధర్,వెంకటేష్ ల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్. మహమ్మద్ తెలిపారు. అనంతరందాతలు గంగాధర్, వెంకటేష్ మాట్లాడుతూ మా తండ్రి కీ.శే.గుగ్గిళ్ళ వెంకటరమణ 2 వ వర్ధంతి సందర్భంగా మాతండ్రిజ్ఞాపకార్థంగాప్రజలకు ఉపయోగ పడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడంజరిగిందనిఅలాగేరాబోయే రోజుల లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలుచేయడానికిమావంతు సహాయ సహకా రాలుఅంద జేస్తానని తెలిపారు. కార్యక్రమంలోకోశాధికారిలయన్ కె.మనోహర్ రాజు,దాత కుటుంబ సభ్యులు ఆశ్రమం మేనేజర్‌సుబ్బయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఒంటిమిట్ట పంచాయతీ సెక్రెటరీ సుధాకర్ పేరుపేరునా వారి సేవలను కొనియాడుతూ మీరు బదిలీ అయిన చోట కూడా ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని ఎక్కడికి పోయినను ఒడిదోడుకులను అది గమించి మీ పనిని అందరూ మెచ్చుకునేలా చేసుకుంటూ వెళ్లాలని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క సిబ్బందికి పట్టు శాలవతో పూలమాలతో సత్కరించినారు, ఇక్కడ పనిచేసే వెళ్లేవారు మీ యొక్క సేవలను వచ్చిన కొత్త సిబ్బందికి కొద్ది రోజులైనను ఫోన్లో అందుబాటులో ఉండాలని తెలియజేశారు. పనులను ఎవరైతే సంపూర్ణంగా చేయగలరో అటువంటి ఉద్యోగులకి ఎక్కడైనను ఎప్పుడైనాను గౌరవంతో పాటు ప్రాముఖ్యత కూడా లభిస్తుందని తెలియజేశారు. మీ యొక్క పనులను మీరు సులభతరం చేసుకొనుటకు ఎంక్వైరీలకు క్యాంపులు వేయబడినప్పుడు అనుసంధానంగా ఉన్న వివరణ కూడా కలగలుపుకొని తెచ్చుకున్నట్లయితే పని సులభతరం అవుతుందని తెలియజేశారు.



# నిరక్షరాస్యులకు వయోజన విద్యను అందించాలి

### నిరక్షరాస్యులు వారి కనీస అవసరాలను సొంతంగా చేసుకొనేలా తీర్చిదిద్దాలి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులకు వయోజన విద్యను అందించాలని, నిరక్షరాస్యులు వారి కనీస అవసరాలను సొంతంగా చేసుకొనేలా తీర్చిదిద్దాలని, 2029 నాటికి జిల్లాను 100 శాతం అక్షరాస్యత కలిగిన జిల్లాగా మార్చడమే ధ్యేయమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమాల పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వయోజన విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, అక్షరఆంధ్ర ఉల్లాస్ (సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసంపై అవగాహన) కార్యక్రమాల పై వివిధ అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ పథకం లేదా కార్యక్రమంలో సమాజంలోని వివిధ వృత్తులలో ఉన్న 15 సంవత్సరాల పైబడిన వయోజనులను దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిన కార్యక్రమం అన్నారు. ముఖ్యంగా ఎస్ హెచ్ జి లబ్ధిదారులు, ఆయాలు, వంట వండేవారు, వివిధ రకాల సహాయకులు, వివిధ కార్యాలయాల కాపల దారులు, తదితరులను అక్షరాస్యులుగా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. 2024-25 సంవత్సరం లో 13767 మంది ఈ కార్యక్రమంలో వయోజన విద్య తీసుకున్నారని దాదాపు 91 శాతం మంది పరీక్షలను విజయ వంతంగా పూర్తి చేశారన్నారు. 2025-26 సంవత్సరానికి అన్నమయ్య జిల్లాకు 85605 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే లక్ష్యంతో కార్యక్రమం రూపొందించబడింద న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అక్షర ఆంధ్ర మరియు ఉల్లాస్ కార్యక్రమాల ద్వారా అన్నమయ్య జిల్లాను 100% అక్షరాస్యత కలిగిన జిల్లాగా మార్చే దిశగా..2025-26సంవత్సరానికి85,605మందినిరక్షరాస్యలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టు కున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనబోయే వయోజనులందరికీ కేవలం చదవడం మరియు రాయడం మాత్రమే కాకుండా ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యతలపై కూడా దృష్టి పెట్టబోతున్నామన్నారు. ఆర్థిక అక్షరాస్యత పెరగడం ద్వారా ఎస్ హెచ్ జి లబ్ధిదారులు తీసుకునే నిర్ణయాలు మరింత అవగాహనతో కూడిన నిర్ణయాలుగా మారుతాయి అన్నారు. డిజిటల్ అక్షరాస్యత ద్వారా ఆర్థిక లావాదేవీలను ఇంటర్నెట్ సౌకర్యంతో త్వరగా చేసుకోగలుగుతారని, బ్యాంకులకు వెళ్లే అవసరం లేకుండా చేయ వచ్చున్నారు. కార్యక్రమానికి సంబంధించిన పాఠ్యప్రణాళిక పర్యవేక్షణ సిస్టం లను టీసీఎస్ సంస్థ ఎటువంటి లాభాపెక్ష లేకుండా ఉచితంగా ప్రభుత్వానికి అందించిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, కమిటీలోని వివిధ సభ్యులకు వివిధ సూచనలను చేశారు. పిడి డిఆర్డిఏ ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో విద్యను అభ్యసించబోయే వారిని గుర్తించడానికి గ్రామ సహాయకులను ఎంపిక చేయాలని ఎంపిక చేసిన గ్రామ సహాయకులకు తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. పిడి ఐసిడిఎస్ ఉద్దేశించి మాట్లాడుతూ విద్యనభ్యసించే వారికి తరగతులను ఏర్పాటు చేసేందుకు అంగన్వాడీ కేంద్రాలను ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోనిపాఠశాలల్లోపనిచేస్తున్న ఆయాలను వంట మనుషులను విద్యార్థులుగా పంపాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీల ద్వారా కమ్యూనిటీ హాల్స్ ను ఈ కార్యక్రమానికి అందజేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పాల్గొనే మగవారిని ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా చేసి అక్షరాస్యతను పెంచాలని పిడి డ్వామాని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వెలుగు సంస్థలో ఘనంగా మహానటి సౌందర్య జయంతి

### - దివ్యాంగులు,వృద్ధులకి అన్నవితరణ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో తెలుగు వినీలాకాశంలో చెరగని ముద్రవేసి తెలుగు ప్రజలంతా ఇష్టపడే నటీగా,తెలుగింటి ఆడపడుచులా అందరి మన్ననలు అందుకున్న అలనాటి గొప్ప మహానటి స్వర్గీయ సౌందర్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కె.ఎస్.సౌమ్య చిన్నా వెలుగు సంస్థలోని చిన్నారులు ,వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా అమర్ బుక్ స్టాల్ నిర్వాహకులు చిన్న,మొలక రాఘవేంద్ర రెడ్డిచంద్రశేఖర్ రెడ్డి స్కూల్ బ్యాగ్స్,స్టేషనరీ కిట్స్,బుక్స్,పలకలు వితరణ చేశారు.ముందుగా అమర్ బుక్ స్టాల్ చిన్నవారి స్నేహితులు వెలుగు ప్రత్యేక పాఠశాలలోని చిన్నారులను ప్రేమతో పలకరించారు.వెలుగు చిన్నారులకు పెన్సిల్స్,బుక్స్,పలకలు,స్కూల్ బ్యాగులు,స్టేషనరీ కిట్స్ మొదలైనవి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రెటరీఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి,అమర్‌బుక్‌స్టాల్ చిన్న,మొలక రాఘవేంద్ర, చంద్ర శేఖర్ రెడ్డి,వార్డెన్ స్వీటీ,వెలుగు సిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.



# సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ సుడిగాలి పర్యటన

### తంబళ్లపల్లెలో విస్తృతంగా తనిఖీలు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో శుక్రవారం మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ సుడిగాలి పర్యటన చేశారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, సచివాలయాలు, అంగన్వాడీలలో తనిఖీలు చేపట్టి అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. తొలుత అంగళ్లులోనిబి.సిగురుకులపాఠశాల సందర్శించారు.విద్యార్థులమెనూతో పాటు విద్యా విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తి చేశారు. తంబళ్లపల్లె సిహెచ్సిలో రక్త పరీక్షల వార్డు, ఎక్సరే యూనిట్, ఆపరేషన్ థియేటర్, ఓపి తో పాటు హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. రోగులకు సకాలంలో వైద్యం, రాత్రి పూట డాక్టర్, ఆసు పత్రిలో కాన్పులు, అత్యవసర కేసులు తదితర సమస్యలపై మెడికల్ ఆఫీసర్ తేజస్విని అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్ సందర్శించి పాఠశాలలో టెన్త్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించి ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, అధ్యాపకులు, ఎంఈఓత్యాగరాజును అభినందిం చారు.కస్తూరిబా గురు కులంలో బాలికల సౌక ర్యాలు, విద్యా విధానం పై ఆరా తీశారు. అనంతరం గోపిదీన్నె సచివాలయంలో ఐవిఆర్ సర్వే పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్టి గురుకుల పాఠశాల నిర్వహణపై సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వాహకులు సకాలంలో లేకపోవడం కనీసం విద్యార్థుల విద్యా విధానం అవగాహన



లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ నిర్వహణపై నిఘా పెంచాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాసులు,స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో థామస్ రాజా, మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు, కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల మెరవణితో పులకించిన పల్లెలు

### - మొక్కులు చెల్లించుకున్న మహిళలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దతిప్పసము ద్రం మండలం,తుమ్మరకుంట గ్రామస్తుల ఆధ్వర్యంలో పీర్ల పండుగ ఉత్సవం అత్యంత వైభవంగా జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం సామాడపల్లి,బొమ్మిరెడ్డి పల్లి,గజ్జలవారిపల్లి నందు పీర్ల మెరివణి కన్నుల పండుగలా జరిగింది.మంగళ వాయిద్యాలు,మేళతాళాలతో పీర్ల మెరవణి జరగడంతో పల్లెలు పులకించాయి.ముఖ్యంగా మహిళలు పీర్ల వద్ద తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది పీర్ల పండుగ ఉత్సవం అత్యంత వైభవంగా జరుపుకోవడం విదితమేనన్నారు.ఈ ఏడాది సైతం బ్రహ్మాండంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈఉత్సవంలో భాగంగా పీర్లు పంచాయతీలోని అన్ని పల్లెల్లో మెరవణి తిరగడంఆనవాయితీ అన్నారు.పీర్ల పండుగ ఉత్సవంలో పాల్గొంటే ఎంతో పుణ్యంలభిస్తుందని తుమ్మరకుంట గ్రామస్థులు తెలిపారు.కావున పీర్ల పండుగ ఉత్సవంలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శాకంబరీ అవతారంలో



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఆషాడమాస శుభ సందర్భంగా వాసవి మాత శుక్రవారం సాయంకాలం "శాఖాంబరి" అలంకారంలో దర్శనమి స్తుంది. వాసవి అమ్మవారికి "వడి బియ్యం సారె" మహిళలు ఆనందంగా సమర్పిం చారు. మహిళలతో సహస్రనామ కుంకు మార్చన జరిపించారు. రాత్రి 9 గంటలకు దశ హారతులతో తీర్థ ప్రసాద వినియోగం జరిగినది అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు తెలిపారు.

# గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన తహశీల్దార్



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** మారుమూల ప్రాంతాల నుండి వచ్చే గిరిజన విద్యార్థుల సౌకర్యాల తీరుపై తాసిల్దార్ శ్రీనివాసులు మండిపడ్డాడు. రాత్రి గిరిజన గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్టల్ నిర్వాహకులు నిర్లక్ష్యం, విద్యార్థులకు అరకురా సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను తాసిల్దార్ విద్యా విధానంపై విద్యార్థులకు క్లాసు నిర్వహించారు. గురుకులంలో టాయిలెట్లు సక్రమంగాపై లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేసితీరుమార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గురుకుల పాఠశాలసమస్యలపైఉన్నతాధికారులదృష్టికితీసుకెళ్లిపరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఆయనమెట్లకార్యదర్శి శ్రీనివాసరావు, గురుకుల హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పాల లోకేష్ జన్మదినం రోజున పలు సేవా కార్యక్రమాలు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకడూరు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కుప్పాల శంకరయ్య కుమారుడు కుప్పాల లోకేష్ జన్మదినం సందర్భంగా బోలా శంకర్ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో రైల్వే కోడూరులో ఉండే పేదలకు, అనాధలకు అల్పాహారం అందజేయడం జరిగిందని బోలా శంకర్ స్వచ్ఛంద సేవా సమితి తెలియజేశారు. అనంతరం రైల్వేకోడూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్స్ పంపిణీ . ఈ సందర్భంగా బోలా శంకర్ సేవాసమితి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో సేవ గుణం ఉండాలని అలాగే పుట్టినరోజుకు, వర్ధంతులకు, పెళ్లిరోజులకు, పలు శుభకార్యాలకు తమకు తోచినంత పేదలకు, అనాధలకు సహాయ పడితే ఆ ఆనందమే వేరని మనసుకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని, ప్రతి ఒక్కరూ పేదవారికి, అనాధలకు సహాయం చేయడంలో ముందుండాలన్నారు. ఈకార్యక్రమంలో భోళా శంకర్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, అలాగే కమిటీసభ్యులుమందలనాగేంద్ర, బుడిగి శివయ్య,నుకామహేశ్వరరెడ్డి,కొప్పుల శంకరయ్య,వాసబాబు,లక్ష్మయ్యకొర్లకుంట శంకర, పెనుకొండ సుబ్బరాయుడు, నాగరాజా, బాబి, ప్రశాంత్, సురేంద్ర రాజు పాల్గొన్నారు.



## ఆర్టీసీలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

– 2వ డిపో మేనేజర్ అమరనాథ్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ మదనపల్లి–2 డిపో పరిధిలో ప్రవేశద్వారం వద్ద డిపో మేనేజర్ అమరనాథ్ ఆధ్వర్యంలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలోఅత్యధిక కెయంపిఎల్ ఈపికె తెచ్చిన7మందిఉద్యోగులకి ప్రశంసా పత్రాలు నగదు చెక్కులను అందజేశారు. ఉద్యోగులందరూ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి డిపో అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కెయంపిఎల్ ఈపికెను పెంచి డిపోను రీజియనులో మొదటి స్థానంలో నిలపాలని డిపోమేనేజర్ఉద్యోగులకుపిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మెకానికల్,2వ డిపో సూపర్వైజర్లు సుమారు 45 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం వాహనంతో పాటు ఏడుగురి అరెస్టు

**పీలేరు మేజర్న్యూస్ :** శేషాచలం అడవుల నుండి తమిళనాడుకు అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్నట్టుపీలేరు ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ ఎం గురు ప్రభాకర్ అందిన రహస్య సమాచార మేరకు శుక్రవారం తెల్లవారు జామున పీలేరు చిత్తూరు మార్గమధ్యంలో కల్లూరు నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏపీ 03యస్ 3713 నంబరు గల మారుతి సుజుకి ఆపకుండా వెళుతుండగా వెంబడించి కల్లూరు సమీపంలో వాహనాన్ని అదుపులోకి తీసుకున్నాము. అందులో ఉన్న 13 ఎర్రచందన దుంగలతో పాటు తమిళనాడు రాష్ట్రం, కళువ కుచ్చి జిల్లాకు చెందిన ఏలుమలై, సింథల్, ఆన్ బలగం, రామన్, అన్నా దొరై, కుప్పు స్వామి, మణి,7 మందిని అదుపులోనికి తీసుకున్నామని వాహనంతో పాటు ఎర్రచందనం విలువ సుమారు 20 లక్షలు ఉంటుందని డిఎఫ్ఓ గురు ప్రభాకర్ శుక్రవారం సాయంత్రం తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచామనితెలిపారు. ఈ దాడులలో ఎఫ్ ఆర్ వో చంద్రశేఖర్, ఎఫ్ ఎస్ ఓ ప్రకాష్ కుమార్, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్, నందీశ్వరయ్య, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా తరలిస్తున్నట్టు తెలిస్తే 9440810114 కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.



## కోర్టులో గంగమ్మను దర్శించుకున్న నిస్సార్ అహమ్మద్

– అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్





**మదనపల్లె,మేజర్న్యూస్ :** కోరిన భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కోర్టులో గంగమ్మ ప్రసిద్ధి కెక్కిందని,నిత్యం భక్తుల పూజలు అందుకునే గంగమ్మకు ప్రతి శుక్రవారం,మంగళవారం రాహుకాలంలో దీపాలు వెలిగించడం ప్రత్యేకత అని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. కోరిన భక్తుల కొంగు బంగారంగా ఖ్యాతి గాంచిన కోర్టులో గంగమ్మను శుక్రవారం నిస్సార్ అహమ్మద్,వైసిపి నాయకులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొని అన్నదానం చేసారు. ఈ సందర్భంగా నిస్సార్అహమ్మద్ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం గంగమ్మ ఆలయం వెలసిందని,మదనపల్లె పట్టణ ప్రజానీకం గంగమ్మకు నిత్యం పూజలు చేసి భక్తిశ్రద్ధలతో కొలుస్తారని తెలిపారు. మదనపల్లె పట్టణం, రూరల్ మండలంలోని ప్రజలు ఏదైనా శుభకార్యాలు తలపెట్టిన సమయంలో కోర్టులో గంగమ్మను దర్శించుకుని వెళ్తే ఆపని నిర్విఘ్నంగా జరుగుతుందని ఇక్కడి ప్రజల నమ్మకమన్నారు. కోర్టులో గంగమ్మకు ప్రతి మంగళవారం,శుక్రవారం రాహుకాలంలో నిమ్మకాయ మీద నేతి దీపాలు వెలిగిస్తారని,తద్వారా సర్వ అరిష్టాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమన్నారు. కోర్టులో గంగమ్మను దర్శించుకోవడానికి మదనపల్లె ప్రాంతానికి చెందిన వారు మాత్రమే కాకుండా తంబళ్లపల్లె, పీలేరు,పుంగనూరు,రాయచోటి,కదిరి నియోజకవర్గాల నుండే కాకుండా కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి,శ్రీనివాసపురం,ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు అడ్వకేట్ వేణుగోపాల్ రెడ్డి,ఆనంద్,మహేష్ బాబు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,శారదా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,నారాయణ రెడ్డి,చరణ్,శ్రీకాంత్,మహేశ్వర రెడ్డి,వినీతా బాయి,రోలింగ్ మల్లిక,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ ప్రిపరేషన్ సెషన్

– హాజరైన హెచ్‌పిఈ హెచ్.ఆర్ మేనేజర్ పి.జగదీశ్





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం కెరీర్ ప్రిపరషన్ పేరుతో శుక్రవారం ప్రత్యేక సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హెచ్‌పిఈ సంస్థ హెచ్.ఆర్ మేనేజర్ పి.జగదీశ్ హాజరయ్యారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మాక్ ఇంటర్వ్యూలు,గ్రూప్ డిస్కషన్లు నిర్వహించి,ప్రస్తుత జాబ్ మార్కెట్ పరిస్థితులు,ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అనుసరించాల్సిన పద్ధతులు గురించి ప్రాముఖ్యతనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ,ప్రొఫెషనలిజం మరియు కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు ప్రస్తుత టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా మనం మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొనగా వారిలో మంచి ఉత్సాహం కనిపించింది. కళాశాల డైరెక్టర్ డా.ఎస్. రామలింగా రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విద్యార్థుల భవిష్యత్ విజయానికి ఇలాంటి ప్రిపరేషన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. హెచ్ఆర్ మేనేజర్ పి.జగదీష్ కళాశాలకు విచ్చేసి ఈ కార్యక్రమం నిర్వహించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల డీన్ అఫ్ అకాడమిక్స్ డాక్టర్ వివిఎన్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.పీఈ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ పి.జగదీష్,కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,డీన్ అఫ్ అకాడమిక్స్ డాక్టర్ వివిఎన్ భాస్కర్,ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,వివిధ డిపార్ట్మెంట్స్ చెందిన అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ 2వ మహాసభలను విజయవంతం చేద్దాం



**కేవిపల్లి మేజర్న్యూస్ :** ఆగస్టు 10 –12 న మదనపల్లిలో జరగనున్న సీపీఐ 2వ మహాసభలను విజయవంతం చేద్దామని, అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి నిధులు, నికర జలాలు సాధనకోసం ఉద్యమిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం సీపీఐ జిల్లా మహాసభల కరపత్రాలు సీపీఐ–ఏఐటీయూసీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారిఅధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 2014 ఎన్నికల్లో నల్లధనం వెలికితీత,పన్నుల భారాలు తగ్గింపు,ధరల నియంత్రణ, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన వంటి హామీలు అమలులో వైఫల్యంచెందిందనిఆరోపించారు. కార్పొరేట్ సేవలో మునిగి తేలుతూ ప్రజా కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్మికులపనిగంటలు,కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక శ్రమను దోచుకుం టున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేంద్రంతో మాట్లాడి నిధులు రాబట్టకుండా బీజేపీతో అంటకాగుతున్నారని విమర్శించారు. జిల్లాలో హంద్రీనీవా ప్రాజెక్టు సత్వరం పూర్తి సాగునీరు త్రాగునీరు అందించాలని కోరారు. తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పుణంనిర్మించాలని,కడప – బెంగళూరు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెరిపించి నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అటో,హమాలీలకు భవన నిర్మాణకార్మికులకుసంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. మామిడి , టమోటా, బొప్పాయి ఆధారిత పరిశ్రమలు, టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ 10వేల కోట్లు రూపాయలు ఖర్చు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, ఏఐటీయూసీ హమాలీ యూనియన్ నాయకులు పి.వి రమణ, దాము, వెంకటేష్, రామచంద్ర, మల్లికార్జున, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు

# మదనపల్లె టమోటా మార్కెట్ ఛైర్మనుగా జంగాల శివరామ్



- శుభాకాంక్షలు తెలిపిన రాందాస్ చౌదరి,కూటమి నాయకులు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లె టమోటా మార్కెట్ కమిటీ నూతన చైర్మనుగా జనసేన సీనియర్ నాయకులు,ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్ నియమితుల య్యారు.ఈ మేరకు గురువారం రాత్రి కూటమి ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా శివరాం రాయల్ మాట్లాడుతూ మంచి ప్రభుత్వం,మంచి చేసి చూపిస్తామని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చూపిన బాటలో నడిచి ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ అయిన మదనపల్లె టమోటా మార్కెట్టును అభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు.శుక్రవారం కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి సమక్షంలో జంగాల శివరామ్ రాయల్ మార్కెట్ చైర్మన్ కావడం పట్ల జనసేన టిడిపి,బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జంగాల శివరామ్ రాయల్ సిఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన పార్టీ పిఏసి కమిటీ చైర్మన్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,ఎమ్మెల్సీ హరిప్రసాద్,రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి,మదనపల్లె ఎమ్మెల్యే షాజ హాన్ బాషా,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, సీనియర్ నాయకులు బాబురెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,యల్లంపల్లి ప్రశాంత్, బండి ఆనంద్,ఆకులక్రిష్ణమూర్తిజనసేన,టిడిపి,బిజెపి నాయ కులు తన నియామకం కోసం సహకారం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చూపిన బాటలో నడిచి అభివృద్ధివైపుపయనించేవిధంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.తాను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినని,తనతండ్రి సైన్యంలో పనిచేయడం జరిగిందని,జై జవాన్,జైకిసాన్ నినాదంతో పనిచేస్తామని ప్రకటించారు. మార్కెట్ యార్డ్ ప్రక్షాళన చేసి రైతుపక్షాన నిలబడి రైతు లకు ఆదాయం వచ్చి లాభపడే విధంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఏదైతే గ్రామీణ ప్రజలకు మంచి చేయాలనే దృఢ సంకల్పంతోమారుమూలప్రాంతాలకు,గిరిజన తాండాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తూ ప్రజల హృదయాలలో నిలిచి పోయారోఅదేవిధంగాతాము కూడా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత విభాగం నాయకులు అడపా సురేంద్ర,రాజ్ భవన్ రాజా, కోసూరి భవాని,బీసీ నాయకులు సుబ్రహ్మణ్యం,కాశీ శ్రీరామ్‌వాల్మీకి,ప్రభాకర్,మల్లెంప్రకాష్ నాయుడు, పసుపు లేటి శ్రీనివాసులు,సికిందర్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధుల పట్ల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ అన్సారీ






**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రతి గ్రామ ప్రజలు వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని మన గ్రామాన్ని శుభ్రంగా మన పరిసరాలను పచ్చగా ఉంచుకున్నప్పుడే మనకు ఆరోగ్య భాగ్యం పట్టినట్టేనని చిట్వేలి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అన్సారి, తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం, ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఎలాంటి వ్యాధులు ప్రబల కుండా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని ప్రజలు కూడా సహకరించాలన్నారు. ప్రభుత్వ ఆసు పత్రిలో 24 గంటలు సేవలు అందించేలా చొరవ చూపుతున్నామన్నారు. రాబోవు వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అందించాల్సిన వైద్యం వాటిపై సిబ్బందితో ఎప్పటికప్పుడు చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటున్నామని. ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు అన్ని విధాల ప్రజలకు సేవలు అందేలా తగు జాగ్రత్తలు తీసుకుంటు న్నామన్నారు. దోమల ఉత్పత్తిని కూడా తగ్గించు కునే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. నీరు ఎక్కువ నిలువ ఉంచడం మురికిగుంటల పై మూత లేకపోవడం వంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూత్రాన్ని ప్రతి ఒక్కరు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎప్పటికప్పుడు ప్రతి గ్రామ పంచాయతీలోని ఆ పరిధిలో ఉన్న గ్రామాలలో గర్భిణీ మహిళలకు కావాల్సిన వైద్యాన్ని అందించే విధంగా పూర్తి స్థాయిలో సమాచారాన్ని తీసుకొని గర్భిణీ మహిళకు వైద్యం అందేలా చొరవ చూపుతున్నా మన్నారు. గ్రామాలలో ఎటువంటి వ్యాధులు సోకిఅన్నప్పుడు వెంటనే ఆయా గ్రామానికి సంబంధించిన ప్రజలు తెలియచేయాలని కూడా ఆయన తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలోని సిబ్బందికి తెలియచేస్తే వెంటనే స్పందించి ఆ గ్రామాన్ని సందర్శించి వైద్య సేవలు అందిం చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు సహక రించాలని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంపవరింగ్ మైండ్స్ త్రు లీడింగ్ టెక్నాలజీస్ అంశంపై వర్క్‌షాప్ నిర్వహణ




**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ఎంపవరింగ్ మైండ్స్ త్రు లీడింగ్ టెక్నాలజీస్ అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వ హించారు. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఈ శేష మరియు ఎం. చక్రధర్ (అమెరికా ) హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ టెక్నాలజీ రంగంలో దూసుకెళ్తున్న ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ కంప్యూటర్ విజన్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం లో జరుగుతున్న తాజా పరిశోధనలు, మిషన్ లెర్నింగ్‌డీప్‌లెర్నింగ్‌పద్ధతులవాడుకపై ఆసక్తికర మైన విజ్ఞానాన్ని పంచారు. డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్‌లో చిత్ర విశ్లేషణ, ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్, ఫిల్టరింగ్ టెక్నిక్స్ వంటి అంశాలపై ప్రాక్టికల్ ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే కంప్యూటర్ విజన్ రంగంలో ఆబ్జెక్ట్ డిటెక్షన్, ఫేస్ రికగ్నిషన్, ట్రాకింగ్ మెకానిజమ్స్ వంటి సాంకేతికతను విద్యార్థులతో పంచుకున్నారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నిపుణులు విస్తృతంగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థులలో పరిశోధనాపై ఆసక్తిని పెంపొందించేందుకు ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడిందని ఉపాధ్యాయ, విద్యార్థి వర్గం అభిప్రాయపడింది.ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు పరిశోధనా దృక్పథంతో కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు."ప్రపంచంలోప్రతిరోజూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులు అప్‌డేట్ అవ్వాలని, సరికొత్త టెక్నాలజీ అంశాలపై ఫోకస్ చేసి వర్క్‌షాపులు, సెమినార్లు తరచూ నిర్వహిం చడం ద్వారా వారికి నైపుణ్యం కల్పించాలన్నదే మా ధ్యేయం,"అనిపేర్కొన్నారు.ఈవర్క్‌షాప్ నిర్వ హణ లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్‌డాక్టర్‌వి.వెంకటరమణ, వివిధ విభాగాధి పతులు,అధ్యాపకులువిద్యార్థినివిద్యార్థులు కార్యక్ర మాన్ని పెద్ద ఎత్తున ఆహ్లాదంగా స్వీకరించారు.

## వీధుల్లోనూ మురికి కాలువలను శుభ్రం చేయించిన అధికారులు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ జిల్లా కడప ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచినఏకశిలానగరంమేజర్‌పంచాయతీఅయినఒంటిమిట్ట మండలంలో మండల సర్పంచ్ కత్తి సుజాత పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఒంటిమిట్ట టౌన్‌లో ప్రతి వీధి తిరిగి మురికి కాల్వలను శుభ్రం చేయిస్తూ ప్రతి వీధిలోను వీధి దీపాల సౌకర్యార్థమైతేనేమి ఒంటిమిట్ట టౌన్‌లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. అంతేకాకుండా ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రతి వీధిలోను గ్రీన్ అంబాసిడర్చే ప్రజల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకుంటూ ప్రతి గల్లీలోనూ మలేరియా డెంగ్యూ వంటి జబ్బులు సగకుండా గమేషన్ పౌడర్ ను చల్లిస్తూ ఒంటిమిట్ట టౌన్‌లో ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలకు దారితీకుండా తమదైన శైలిలో ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల సర్పంచ్ కత్తి సుజాత.పంచాయతీకార్యదర్శి సుధాకర్. గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షరజ్యోతి కార్యక్రమం

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం స్థానిక గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షర జ్యోతి కార్యక్రమం ద్వారా గ్రామాలలోని పిల్లలకు విద్య వికాసం అందించేందుకు కృషి చేస్తామని ట్రస్ట్ చైర్మన్ పార్థసారథి తెలిపారు. రైల్వేకోడూరు, రెడ్డివారిపల్లి, ఒబనపల్లి పంచా యితీలలో గత మూడురోజులుగా వివరాలు సేకరించామన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు చేతులు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి తెలిపారు.



# విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

▪ హాస్టల్‌లో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం ▪ హాస్టల్ సిబ్బందికి ప్రభుత్వం ఇచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలి ▪ పెనగలూరులో హాస్టల్స్‌ని పరిశీలించిన తహసీల్దార్ అమరేశ్వరీ



**పెనగలూరు,మేజర్ న్యూస్ :** విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత పెనగలూరు తహసిల్దార్ అమరేశ్వరి తెలియజేశారు. శుక్రవారం పెనగలూరు మండలంలోని బాలుర వసతులు గృహం, కస్తూరి బా వసతి గృహాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా బాలుర వసతి గృహంలోపైకప్పు దెబ్బతినడం, మరుగుదొడ్లకు కావాల్సిన మరమ్మత్తులు, వంటగది, విద్యార్థుల సౌకర్యాలను ఆమె పరిశీలించారు.అలాగే కస్తూరిబా గాంధీ వసతి గృహంలో కూడా సౌకర్యాలను పరిశీలించి తగు సూచనలు సలహాలుఅందించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విద్యార్థులకు వచ్చే అన్ని సౌకర్యాలను హాస్టల్ సిబ్బంది కల్పించాలని, హాస్టల్లో ఉన్న సమస్యలను తప్పనిసరిగాఉన్నతాధికారులదృష్టికి తీసుకువెళ్లి మరమ్మ తులు చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసేందుకు తగు చర్యలు చేపడతామని, ఎప్పటికప్పుడు విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని హాస్టల్ సిబ్బంది జాగ్రత్తలు వహించాలని, సమస్యలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకురావాలని, ముఖ్యంగా విద్యార్థులకు అందించే భోజనం విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకుని రుచికరమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని ఆమె ఇబ్బందికి సూచించారు. ప్రభుత్వ హాస్టల్లో ఉండే ప్రతి విద్యార్థికి చదువుతోపాటు సంస్కారం, క్రమశిక్షణ నేర్పే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకే ప్రతి ఒక్కరు వసతి గృహాలలో ఉండే విద్యార్థులను సొంత కుటుంబ సభ్యులు భావించి వారికి విద్యాబుద్ధులతోపాటు క్రమశిక్షణ కూడా నేర్పించాలని ఆమె తెలియజేశారు.







## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తున్నాం

దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**బి.కొత్తకోట/తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం ముద్దలదొడ్డి పంచాయతీలో మరియు బి.కొత్తకోట మండలం గట్టు గ్రామం, నల్లగుట్లపల్లి మరియు నాయినిభాయి గ్రామం గుట్టపాలెం గ్రామాలలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డికి ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. శుక్రవారం సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జయచంద్ర రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది కూటమి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను ప్రజలకు కరపత్రాలు ద్వారా వివరించారు. ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చా మని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్ సర్వీస్ సద్వినియోగంచేసుకోవాల న్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు పరిపాలన బాగుందని ప్రతి అభివృద్ధి పథకం మాకు సకాలంలోఅందుతుందని చెప్పడంతో హర్షద్వా నాలు మిన్ను ముట్టాయి. తంబళ్లపల్లె అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ప్రజలు కూటమి ప్రభు త్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సీని యర్ నాయకుడు మదన్ మోహన్ రెడ్డి,మోటుకు శివ, లోకనాథ్ రెడ్డి,నరసింహ రెడ్డి, కిట్టన్న, నారా యణ,మోహన్ రెడ్డి, అమర, వెంకట నారాయణ, గుంటి కుమార్, రెడ్డెప్ప మండలం లోని టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, కె ఎస్ ఎస్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జంగాల శివరాంని ఘనంగా సన్మానించిన శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనుగా జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్ నిమతులయ్యారు.ఈ నేపథ్యంలో శుక్రవారం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు నీరుగట్టువారిపల్లెలోనే తన నివాసంలో జంగాల శివరాంని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాజకీయాల్లో వివాద రహి తుడుగా,అందరివాడుగా శివరాం రాయల్ గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆయన విధేయతకు సరైన గౌరవం లభించిందన్నారు. మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఆయన సరైన వ్యక్తి అని,ఆయన సారథ్యంలో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం శివరాం రాయల్ మాట్లాడుతూ శ్రీరామ్ చినబాబు తనకి ఎంతో ఆత్మీయుడని,రాజకీయంగా మంచి స్నేహితుడని వెల్లడిం చారు.అందరి సూచనలు సలహాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులుఅడపాసురేంద్ర,నరేంద్ర,టిడిపినాయకులుమహబూబ్ ఖాన్,మోడెం శివకుమార్,బీజేపీ యువ నాయకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**గాలివీడు,మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువు తో పాటు క్రమశిక్షణ కూడా అలవర్చుకోవాలని ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని ఎస్సీ, బిసి వసుధ గృహాలతో పాటు నూలువీడులోని ఎస్సి వసతి గృహాలను పరిశీలించారు. సందర్భంగా ఆయన విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యా ర్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పచుకోవాలని దానిని సాధించడానికి ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.



సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో ఉండి చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదు వులను చదివి వివిధ రకాల ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. మీ తల్లిదండ్రులు మీ భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని వారి కష్టాన్ని ఒమ్ము చేయకుండా వారి ఆశలను నెరవేర్చాలని తెలిపారు. మీరు కష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకుంటే మీ కుటుంబముతో పాటు సమాజం కూడా మిమ్మలను గౌరవిస్తుందని తెలిపారు.అనంతరం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలనుఅందజేయాలనివార్డన్లకు సూచిం చారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా వారిని చూసుకోవాలని, వారికి ప్రభుత్వం కల్పి స్తున్న అన్ని రకాల సౌకర్యాలను అందజేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వార్డెన్లు రవిబాబు, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో శు క్రవారం, విశేష పూజలు నిర్వ హించారు. ఆలయ అర్చకులు అమ్మ వారికి పంచామృత అభిషేకాలు ఆషాడ మాస పూజలు అత్యంత భాగ్యసభలతో అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మహిళల చేత అమ్మవారి ఎదుట స్వహస్తాలతో కుంకుమార్చనలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో మహా మంగళ హారతి భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం ప్రత్యేక అలంకారంలో అమ్మవారిని భక్తు లకు దర్శనం అందజేశారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు

**గాలివీడు,మేజర్ న్యూస్:** సిపిఐ అన్నమయ్య జిల్లా 2 వ మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో శు క్రవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఆగస్టు నెల 10, 11, 12 తేదీలలో మదనపల్లిలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలకు కార్మికులు కర్షకులు మేధావులు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు తరలిరావాలని అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధిని 10 వేల కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో గత రెండు మాసాలుగా నిరంతర పోరాటం కొన సాగిస్తూ కడప బెంగళూరు రైల్వే లైన్. టమోటో జ్యూస్ ఆధారిత పరిశ్రమ మామిడిఆధారితపరిశ్రమ నియోజకవర్గ కేంద్రంలో శీతల గిడ్డంగి కేంద్రాలు



హంద్రీనీవాలో అంతర్భాగమైన వెలుగల్లు శ్రీనివాసపురం జరికోన ప్రాజెక్టు లను పూర్తి చేసి రైతన్న ఆదుకోవాలని జరిగే ఈ మహాసభలను విజయ వంతనికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర సిపిఐ గాలివీడు మండల నాయకులు పురం కృష్ణమూర్తి నచ్చు భాస్కర్ కిరణ్ కుమార్ రెడ్డి షేక్ మస్తాన్ నాగేందర్ నాయుడు వెంకి నాయుడు తదితరులు పాల్గొన్నారు.